**<u>యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు విదేశి వ్యవహారాల రాజ్య మంత్రి, ఎం. జే. అక్బర్ అధికార పర్యటన (18-20, అక్టోబర్, 2016)</u>**

అక్టోబర్ 18, 2016

1. విదేశి వ్యవహారాల రాజ్య మంత్రి, శ్రీ ఎం. జే. అక్బర్, 18-20, అక్టోబర్, 2016 లలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో తన మొదటి అధికార పర్యటన చేయనున్నారు.

2. ఈ పర్యటనలో, అయన తన సహచర UAE నేతలతో సమావేశమయి పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలతో సహా, ద్వైపాక్షిక బంధం లోని అన్ని అంశాలపై అధికార చర్చలు జరుపుతారు. ఇది కాకుండా, అయన 19-20 అక్టోబర్ న దుబాయి లో జరిగే భారత్- UAE ఆర్థిక సదస్సు లో కీనోట్ స్పీకర్ గా పాల్గొంటారు. UAE లో వున్న భారత సమూహంతో కూడా అయన ముఖాముఖీ జరుపుతారు.

3. UAE తో, తరచూ ఉన్నత స్థాయి పర్యటనల పై మరియు ఇరు ప్రజల మధ్య వున్నవిస్తృత సంపర్కం పై ఆధారితం చేయబడిన బహుకోణ ద్వైపాక్షిక బంధాన్ని భారత్ కలిగివుంది. ఆగష్టు 2015 లో గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది UAE లో చేసిన పర్యటన మరియు ఫిబ్రవరి 2016 లో క్రౌన్ ప్రిన్సు ఆఫ్ అబూ ధాబి, హిస్ హైనేస్స్ షేక్ మొహమేడ్ బిన్ జాయెద్ భారత్ కు చేసిన పర్యటన ఈ బంధాన్ని ఒక సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేర్చాయి.

4. 2015-16 లో US$ 50 బిలియన్ల మన సమతూక ద్వైపాక్షిక వాణిజ్యం, UAE ను మన మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలబెట్టాయి. విదేశి ప్రత్యక్ష పెట్టుబడి విషయములో, భారత్ లో అతి పెద్ద పెట్టుబడిదారులలో UAE ఒకటి.

భారత్ శక్తి భద్రతకు అది గణనీయంగా సహాయపడుతున్నది మరియు 2015-16 లలో ఆ దేశము ఐదవ అతి పెద్ద ముడి చమురు సరఫరాదారు.

5. UAE లో వున్న దాదాపు 2.6 మిల్లియన్ల భారత సమూహం ఆ దేశంలో అతి పెద్ద ప్రవాస సమూహం. తమ అతిధి దేశంలో వారు అందిస్తున్న సానుకూల మరియు మెచ్చుకోబడుతున్న కృషి మన అద్భుత ద్వైపాక్షిక బందానికి ముఖ్యమైన సూత్రధారి.

6. UAE తో మనకున్న పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక బంధాలను మరింత బలపరచటానికి ఈ పర్యటన ఒక ఉపయోగకరమైన అవకాశాన్ని కల్పించ గలదు.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 18, 2016